నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం 05
జూన్ 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# సైకిల్ స్పీడ్‌కు విరిగిన ఫ్యాన్ రెక్కలు




**-సింహపురి క్లీన్ స్లిప్**

**-కొత్తవారు నలుగురు గెలుపు**

**-శ్రీధర్రెడ్డి హ్యాట్రిక్**

**నెల్లూరు బ్యూరో ఛీఫ్, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ )** సింహపురి జిల్లా పసుపు పచ్చ మయమైంది. జిల్లా లోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు మొత్తం గెలవడం తో ఆ పార్టీ లో పండుగ వాతావరణం నెలకొంది. సింహపురి జిల్లా లో క్లీన్స్ స్లిప్ చేసిన సైకిల్ స్పీడ్ కు ఫ్యాన్ రెక్కలు విరిగి ముక్కలు అయినాయి.

సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్, దాని పరిధిలో ని ఏడు నియోజకవర్గాలతో పాటు సర్వేపల్లి లో కూడా తెలుగుదేశం, వైస్సార్సీపీ పార్టీ ల అభ్యర్థులు తలపడ్డారు. అయినా కూడా అన్నీ స్థానాలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వైస్సార్సీపీ కి చెందిన విజయసాయి రెడ్డి పైభారీ మెజారిటీ తో గెలుపొందారు. కోవూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తన ప్రత్యర్థి వైస్సార్సీపీ అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పై52000వేల భారీ మెజారిటీ తో గెలుపొందారు. కందుకూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వర రావు వైస్సార్సీపీ అభ్యర్థి కనిగిరి సిట్టింగ్ శాసన సభ్యులు మధుసూదన్ యాదవ్ పై17813వేల ల మెజారిటీ తో గెలుపొందారు. ఉదయగిరి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్, వైస్సార్సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పై13000వేల ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి వైస్సార్సీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి పై7576ఓట్ల ల మెజారిటీ తో విజయం సాధించారు. కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి వైస్సార్సీపీ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై29700ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. నెల్లూరు నగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పొంగూరు నారాయణ వైస్సార్సీపీ అభ్యర్థి ఖలీల్ పై70513వేల ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. ఇక్కడ 25 సంవత్సరాల తరువాత తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేయడం విశేషం. నెల్లూరు రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వైస్సార్సీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పై34139వేల ల మెజారిటీ తో విజయం సాధించారు.

**కొత్తగా నలుగురు........**

ఈ ఎన్నికల్లో జిల్లా నుంచి నలుగురు అభ్యర్థులు తెలుగుదేశం పార్టీ నుంచి కొత్త వారు ఎన్నిక కావడం విశేషం. కందుకూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా గెలిచిన ఇంటూరి నాగేశ్వర రావు, కావలి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా గెలుపొందిన దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి, కోవూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిణి గా గెలుపొందిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా గెలిచినకాకర్ల సురేష్ లకు ఈ ఎన్నికలు తొలిసారి. మొదటి ప్రయత్నం లోనే ఈ నలుగురు గెలుపు సాధించి రాజకీయ పునాది వేసుకున్నారు. వీరందరు తెలుగుదేశం పార్టీ నుంచి గెలవడం గమనార్హం.

**మాజీ మంత్రులు గెలుపు.........**

జిల్లా నుంచి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన ముగ్గురు మాజీ మంత్రులు విజయం సాధించారు. నెల్లూరు నగర నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి పొంగూరు నారాయణ, సర్వేపల్లి నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి లు గెలుపొందారు.

## డాక్టర్ పొంగూరు నారాయణ అనే నేను

**- 70,513ం ఓట్ల మెజారిటీతో డాక్టర్ పొంగూరు నారాయణ విజయం**

**- మూడు దశాబ్ధాల తర్వాత సిటీలో టీడీపీ జెండా రెపరెపలు**

**- నెల్లూరు జిల్లాలో కూటమి క్లీన్ స్వీప్**

**- సంబరాల్లో తెలుగు తమ్ముళ్లు**




**నెల్లూరు (మేజర్ న్యూస్)**2024 సార్వత్రిక ఎన్నికల్లో....మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ... ఓట్ల మెజారిటీతో నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా భారీ విజయాన్ని సాధించారు. తన ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి షేక్ ఖలీల్ అహ్మద్ పై...పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు నుంచి ప్రతీ రౌండ్‌లోనూ నారాయణ ముందంజలో ఉన్నారు. తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో

## నంది వాహనంపై ఆది దంపతులు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** ప్రసిద్ధి చెందిన పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవార్లు నంది వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, కలిశారాధన, స్వామివారికి మహా పూర్వక రుద్రాభిషేకాలు జరిపించారు. అమ్మవారికి నవావరణ పూజలు, కుంకుమార్చన పూజలు, ఖడ్గమాల, ప్రత్యేక పూజలుజరిపించారు. ఉదయం తిరుచా ఉత్సవం జరిపించారు. రాత్రి వెండి నంది వాహనంపై ఆది దంపతులు కొలువుతీరి దర్శనం ఇవ్వడంతో భక్తులు పోటీపడి తమ మొక్కలు తీర్చుకునేందుకు పరుగులు తీశారు. వెండి నందిపై కొలువుతీరిన ఆది దంపతులు గ్రామంలో కి రావడంతో గ్రామస్తులు పలుచోట్ల చలువ పందిళు వేసి ఆది దంపతులకు ఆహ్వానం పలికి తమ శక్తి మేరకు పూజలు నిర్వహించారు . నంది వాహనం ఉత్సవానికి నెల్లూరుకు చెందిన నూకలపాటి రంగమ్మ , ఎండోమెంట్ ఉభయకర్తలగా వ్యవహరించారు. ఈ ఏర్పాట్లను దేవస్థానం ఈవో వి గిరి కృష్ణ పర్యవేక్షించారు. భక్తుల కాలక్షేపం కొరకు ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా బుచ్చిరెడ్డిపాలెం సిఐ హైమారావు బందోబస్తు నిర్వహించారు.

**నేడే రథోత్సవం:-** శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి , గంగ అమ్మవార్లకు బుధవారం ఉదయం రథోత్సవం నిర్వహించనున్నారు.

## ఆత్మకూరులో "ఆనం" అధ్భుతు విజయడంకా

**-ఫలించిన అభివృద్ధి మంత్రం**

**-అంబరాన్నంటుతున్న సంబరాలు**

**-అభినందనల కోలాహలం**



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా మాజీ మంత్రి, ఈనియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి తన సమీపప్రత్యర్థి, వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిపై 7106ఓట్ల మెజారిటీతో అధ్భుత, అద్భుత విజయడంకామ్రోగించి విజయం సాధించారు. గతనెల 13వతేదీ పోలింగ్ జరుగగా మంగళవారం ఓట్లలెక్కింపు జరిగింది. తొలుత నియోజకవర్గంలోని మర్రిపాడు(మేకపాటి స్వంత మండలం),అనంతసాగరం మండలాల్లో ఏడెనిమిది రౌండ్ల ఓట్లలెక్కింపు జరుగగా మేకపాటి స్వల్పంగా ఆదికర్యత కనపరిచారు. అనంతరం ఆత్మకూరు

మిగతా4లో

# కోవూరు నియోజకవర్గం

## తెలుగు తమ్ముళ్ల సంబరాలు.





**విడవలూరు మేజర్ న్యూస్.** కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో మండలంలోని 14 పంచాయతీలోని టిడిపి తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు. చౌక చర్లలో ఓగు నాగేశ్వరరావు, తాత ప్రభాకర్, హరి రెడ్డి, దండిగుంట లో కుడుముల మల్లికార్జున్, రామతీర్థంలో ఆవుల వాసు, ఊటుకూరులో భాను రెడ్డి, వంశీ కృష్ణారెడ్డి, విడవలూరులో గోవర్ధన్ రెడ్డి, సత్యం రెడ్డి ,మాతూరు శ్రీనివాసులురెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి ,పార్లపల్లిలో వేగురి చంద్ర, ముదివర్తి లో రఫీ, తదితరులు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు కేకులకు కోసి మిఠాయిలు పంచిపెట్టుకొని సంబరాలు చేసుకున్నారు అనంతరం భావన సంచాలను పేల్చి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సురేషు వెంకయ్య రవిచంద్ర,బాల, స్వాతి, యేసోబు పాల్గొన్నారు

## తెలుగు తమ్ముళ్ల సంబరాలు.





**విడవలూరు మేజర్ న్యూస్.** కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో మండలంలోని 14 పంచాయతీలోని టిడిపి తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు. చౌక చర్లలో ఓగు నాగేశ్వరరావు, తాత ప్రభాకర్, హరి రెడ్డి, దండిగుంట లో కుడుముల మల్లికార్జున్, రామతీర్థంలో ఆవుల వాసు, ఊటుకూరులో భాను రెడ్డి, వంశీ కృష్ణారెడ్డి, విడవలూరులో గోవర్ధన్ రెడ్డి, సత్యం రెడ్డి ,మాతూరు శ్రీనివాసులురెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి ,పార్లపల్లిలో వేగురి చంద్ర, ముదివర్తి లో రఫీ, తదితరులు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు కేకులకు కోసి మిఠాయిలు పంచిపెట్టుకొని సంబరాలు చేసుకున్నారు అనంతరం భావన సంచాలను పేల్చి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సురేషు వెంకయ్య రవిచంద్ర,బాల, స్వాతి, యేసోబు పాల్గొన్నారు

# కోవూరులో ఎగిరిన టిడిపి జెండా.

**- ప్రశాంతి రెడ్డికే పట్టం కట్టిన కోవూరు ప్రజలు.**

**- కోవూరు నుంచి తొలి మహిళ ఎమ్మెల్యేగా ప్రశాంతి రెడ్డి.**

**- చరిత్ర తిరగరాసిన టిడిపి అభ్యర్థి ప్రశాంతి రెడ్డి.**





**విడవలూరు మేజర్ న్యూస్.** అసాధారణ ఫలితాలతో కోవూరు ప్రజలు తెలుగుదేశం అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి పట్టం కట్టారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎన్నికల ఫలితాలు 50వేలకు పైగా మెజార్టీ సొంతం చేసుకొని రికార్డును సృష్టించారు. కోవూరు నుంచి ప్రధాన పార్టీ అయినా టిడిపి నుంచి తొలి మహిళ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెట్టేందుకు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సిద్ధమయ్యారు. నియోజకవర్గంలోని విడవలూరు కొడవలూరు బుచ్చిరెడ్డిపాలెం కోవూరు ఇందుకూరుపేట మండలాల నుంచి తొలి రౌండు నుంచి ఆధిక్యతను చాటుకుంటూనే దాదాపు 52,000 మెజార్టీతో సమీప అభ్యర్థి వైసిపికి చెందిన నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పై తిరుగులేని విజయం సాధించారు.

**ఊహించిన విధంగానే..**

కోవూరు నుంచి టిడిపి అభ్యర్థిగా బరిలో ఉన్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎన్నికల సమయం నుంచి దూకుడుగానే వ్యవహరిస్తూ అన్ని మండలంలోని నాయకులు కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగింది దీంతో ఆమె విజయం నల్లేరుపై నడకే అన్నట్టుగా ముందుగా అందరు ఊహించిన విధంగానే విజయం సొంతమైంది అయితే అసాధారణ ఫలితాలతో ఆమె సమీప అభ్యర్థిపై 52,000 పైచిలుక మెజార్టీ సాధించటంతో టిడిపి నాయకులు కార్యకర్తలు సైతం అవాక్కయ్యారు. అంతేకాకుండా వైసిపి నాయకులు కూడా ఆమె విజయం పట్ల వ్యక్తం చేశారు.

**కలసిరాని 4.**

కోవూరు వైసిపి అభ్యర్థిగా బరిలో ఉన్న నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని సెంటిమెంట్ ఈ ఎన్నికల ఫలితాలపై కూడా ప్రభావం చూపింది ముఖ్యంగా ఆయనకి నాలుగో నెంబర్ కలిసి రాదని ఒక సెంటిమెంట్ ఉంది. దీనికి తోడు 2004, 2014లో కూడా ఆయన ఓటమి చెందారు. అంతేకాకుండా ఈ సంవత్సరం 2024 తో పాటు ఎన్నికలు జరిగిన తేదీ 13 కావటం ఎన్నికల కౌంటింగ్ జరిగిన తేదీ నాలుగు కావటంతో ఆయనను నాలుగనే నెంబర్ వెంటాడుతుందనేది నిజమయింది. ముందుగా అనుకున్నట్లుగానే నాలుగో నెంబర్ సెంటిమెంటుగా భావించే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి ఎన్నికల్లో కూడా చేదు అనుభవం ఎదురవుతుందని అందరూ ఊహించిన విధంగానే నిజమయింది.

**ఓటమిపై విశ్లేషణ.**

భారీ ఓటమిని చవిచూసిన వైసిపి అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఓటమిపై విశ్లేషణ చేపట్టారు దీంతోపాటు పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు సైతం ఏవిధంగా ఓడిపోయామో ఎందుకు ఓడిపోయామని క్షేత్రస్థాయిలో విశ్లేషణ చేపట్టారు ఏదేమైనా చేతులు కాలేక ఆకులు పట్టుకున్న చందాన వైసిపి అంత అయిపోయాక ఇప్పుడు అప్రమత్తమావడం హాస్యాస్పదంగా మారింది. ఏదిఏమైనా ఎవరు ఊహించని విధంగా టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి భారీ విషయంతో తొలిసారిగా పోటీ చేయటంతోనే తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టనుంది.

# అటకెక్కిన సం'క్షేమం'

**- వసతి గృహాల్లో సమస్యల స్వాగతం**

**-శిథిలావస్థలో భవనాలు**

**- నిరుపయోగంగా మరుగుదొడ్లు**

**- మూలన చేరిన నీటి శుద్ధి యంత్రాలు**

**- అవస్థలు పడనున్న విద్యార్థులు**

**- పట్టించుకోని అధికారులు**



**మర్రిపాడు మేజర్ న్యూస్:** నిరుపేద, పేద విద్యార్థులకు ఏర్పాటుచేసిన సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి అటకెక్కిందని చెప్పవచ్చు. పలు వసతి గృహాలు శిథిలావస్థకు చేరినప్పటికీ వాటిలో విద్యార్థులకు చేకూరే మౌలిక సదుపాయాలు కూడా కౌవడంతో ఈ దుస్థితి నెలకొనడమే అందుకు నిదర్శనం. రాష్ట్ర ప్రభుత్వం నా ఎస్సీ నా ఎస్టీ నా బిసి వారి అభివృద్ధి నా ధ్యేయం అంటున్న తరుణంలో కనీసం వారికి కేటాయించిన వసతిగృహాల్లో సమస్యలు కూడా నెరవేర్చకపోవడం కూడా విడ్డూరంగా ఉంది. అందుకు నిదర్శనం జిల్లాలోని మర్రిపాడు మండలంలో ఉన్నటువంటి వసతి గృహాలే. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన చిన్నారుల చదువుల కోసం మండల కేంద్రాలు పట్టణాలు నగరాలకు వస్తే వసతి పరంగా అవస్థలు ఎదుర్కోకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలను ప్రారంభించింది. తల్లిదండ్రులపై ఎటువంటి భారం మోపకూడదని ఉదయం అల్పాహారం రాత్రి భోజనంతో పాటు నెలవారి కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వాలు చెల్లిస్తూ వస్తున్నాయి. సదుద్దేశంతో నెలకొల్పిన సంక్షేమ వసతి గృహాల గురించి విద్యార్థులు ఉండే భవనాలు శిథిలావస్థకు చేరిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాలలతో పాటు వసతిగృహాల్లోనూ నాడు –నేడు ద్వారా మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలని రాష్ట్ర ప్రభుత్వం తొలత స్పష్టం చేసింది. 2023 డిసెంబర్ నాటికి వసతి గృహాల రూపురేఖలు మారుస్తారని పేర్కొంది. ఇందుకు అనుగుణంగా ఉత్తర్వులు కూడా ఇచ్చిన ఆచరణలో మాత్రం అమలు కాలేదు. కేవలం ప్రచార ఆర్భాటం కోసమే ఇటువంటి ప్రకటనలు ఇచ్చారు తప్ప మరో ఉద్దేశం లేదని పలువురు ఎద్దేవా చేస్తున్నారు. జిల్లాలో ఎస్సీ 73, ఎస్టి 15, బీసీ 98 వసతి గృహాలు ఉన్నాయి. ఈ వసతి గృహాలు చాలావరకు శిథిలావస్థకు చేరుకుని దర్శనమిస్తున్నాయి. అయినా సంబంధిత అధికారులు గానీ ప్రభుత్వం గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. కనీసం సెలవు దినాల్లోనైనా మరమ్మతులు చేస్తారనుకుంటే అది కూడా కరువైంది. దీంతో అతి కొద్ది రోజుల్లో వసతిగృహాల్లోకి రానున్న విద్యార్థులకు తిప్పలు తప్పవు అనే చెప్పవచ్చు. ఉదాహరణకు మర్రిపాడు మండలాన్ని తీసుకుంటే మండల పరిధిలో మూడు ఎస్సీ ఒక బీసీ వసతి గృహాలు ఉన్నాయి. మర్రిపాడు బాలుర, కంపసముద్రం బాలుర ఎస్సీ వసతి గృహాలు శిథిలావస్థకు చేరాయి. ఆ వసతి గృహాలను సందర్శిస్తే ప్రతి ఒక్కరూ ఆశ్చర్య పోవాల్సిందే. స్లాబులు పెచ్చులూడి దర్శనమిస్తుంటాయి. వర్షాకాలంలో ఉరుస్తుంటాయి. సరిగా కిటికీలు తలుపులు లేవు. ఇకపోతే మరుగుదొడ్లు నిరుపయోగంగా మారి దిష్టిబొమ్మల్లా ఉన్నాయి. దీంతో విద్యార్థులు కాలపుత్యాలు తీర్చుకునేందుకు ఆరు బయటకు వెళ్తున్నారు. దీంతో పాటుగా నీటి శుద్ధి యంత్రాలు మూలనపడ్డాయి. ఫలితంగా క్యాన్ వాటర్ ను ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ కాను వాటర్ ను కూడా ఆ వార్డెన్లు విద్యార్థుల చేతనే మోపిస్తున్నారు. ఓ పక్క స్లాబ్ హెచ్లూడి పడుతుంటే ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు గడపాల్సిన పరిస్థితి నెలపొంది. కనీసం వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కూడా కరువవడంతో విద్యార్థులు సంఖ్య కూడా గణనీయంగా ప్రతి ఏడాదికి తగ్గుముఖం పడుతుంది. మర్రిపాడు ఎస్సీ బాలుర వసతి గృహంలో గత మూడు సంవత్సరాల క్రితం వందకు పైగా విద్యార్థుల సంఖ్య ఉండేది. ప్రస్తుతం 50 కూడా లేకుండా తగ్గుముఖం పట్టింది. కారణం సమస్యల వలయం. కాస్మోటిక్ చార్జీలు కూడా అన్నకు పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ మర్రిపాడు బాలుర వసతి గృహానికి వైయస్సార్ కడప జిల్లాలోని పి పి కుంట గోపవరం పలు గ్రామాలనుంచి కూడా విద్యార్థులు హాజరయ్యేవారు. ప్రస్తుతం మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు కూడా చేరడం కష్టతరమైంది. గతంలో వసతి గృహాల్లో ట్యూటర్లు ఉండేవాళ్లు. నేడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. అందువలన ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరుకున్న భవనాలను సందర్శించి వాటికి మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు మరమ్మతులు కూడా చేయించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఆత్మకూరులో "ఆనం" అద్భుతు విజయడంకా



అర్బన్, ఆత్మకూరు రూరల్, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల ఓట్లలెక్కింపు జరుగగా కొంతకొంత మెజిరిటీని ఆనం సాధిస్తూ చివరకు 7106ఓట్ల మెజారిటితో ఘనవిజయం సాధించారు. ఈనియోజకవర్గంలో ఆనం అభివృద్ధి మంత్రం ఫలించగా మేకపాటి సంక్షేమతంత్రం విఫలమై ఆయన పరాజయం పాలయ్యారు. గత ఐదేళ్ళుగా ఆత్మకూరులో తెలుగుదేశం నాయకుడు(ఇన్‌చార్జ్)లేక పార్టీశ్రేణులు చెల్లాచెదురుగా అయోమయంతో ఉండగా కేవలం 40రోజుల ముందు ఆనం రంగప్రవేశం చేసి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీచేసి తాను గతంలో ఇక్కడ సాధించిన అనేక అభివృద్ధిపథకాలను , రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో తాను చేయబోయే అభివృద్ధి,సంక్షేమం, చంద్రబాబునాయుడు ఇచ్చిన మ్యానిఫెస్టో అంశాలతో ప్రచారం సాగించారు. ఇక్కడ వైసిపి కంచుకోటగా ఉండగా బ్రద్ధలుకొట్టి టిడిపి అభ్యర్థిగా రామనారాయణరెడ్డి ఘన విజయం సాధించారు.

ఆయన విజయం విషయం తెలియగానే ఉదయంనుండే ఆయన స్వగృహం వద్ద గుమికూడిన అన్ని మండలాల,. పట్టణ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు అత్యంత కోలాహలంగా ఆనంను శాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి అభినందనలతో ముంచెత్తారు. ఆనం గెలవగానే సమాచరం అందుకున్న టిడిపి శ్రేణులు ఆత్మకూరు పట్టణంలో, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల,మర్రిపాడు మండలాల్లో అంబరాన్నంటేలా సంబరాలు జరుపుకున్నారు. గ్రామగ్రామాన, వాడవాడలా బాణాసంచా పెద్దఎత్తునకాల్చి స్వీట్లు పంచి తమ సంతోషాన్ని వ్యక్తంచేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఆనం రామనారాయణరెడ్డి గతంలో సాదించిన అభివృద్ధిపట్ల ఆకర్షితులై అనేక మంది ప్రజాప్రతినిధులు, నాయకులు తెలుగుదేశంలో చేరడం, ఆనం గెలిస్తే అభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వశించడం, మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, బొల్లినేని కృష్ణయ్యనాయుడు,కంభం విజయరామిరెడ్డి, నిన్నటిదాకా ఉదయగిరి ఎమ్మెల్యేగా కొనసాగిన మేకపాటి కుటుంబానికి చెందిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, టిడిపి నాయకుడు తాళ్ళూరు గిరినాయుడు తదితరులు ఆనం విజయానికి ప్రత్యేకశ్రద్ధతో కృషిచేయడం, వైసిపి ప్రభుత్వంలో అన్నివర్గాల వారు తీవ్రంగా ఇబ్బందిపడడం, నష్టపోవడం తదితర అనేకానేక కారణాలు టిడిపి విజయానికి దోహదపడ్డాయి. సీనియర్ నాయకుడు, పలుదపాలు మంత్రిగా పనిచేసిన నేత, ఆత్మకూరులో ఐదేళ్ళలో 3600కోట్లతో అనూహ్యఅభివృద్ధి సాధించిన ప్రదాత ఆనం రామనారాయణరెడ్డి టిడిపి అభ్యర్థి అయినందునే ఈఘన విజయం సాధించారని అందరూ అభిప్రాయపడుతున్నారు. ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇక్కడ ఎమ్మెల్యేగా ఆనం రామనారాయణరెడ్డిల కాంబినేషన్‌లో ఆత్మకూరు నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వం వదిలేసిన పనులు, ఇంకా అవసరమైన పనులు బాగా సాధించగలరని కూడా భావిస్తున్నారు.

## ఆత్మకూరులో మళ్ళీ ఆరంభం కానున్న "ఆనం" నాయకత్వం

### -ఆకాంక్షిస్తున్న అభిమానగణం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్**: నెల్లూరు జిల్లాలో అత్యంత సీనియారిటి నాయకత్వం కలిగిన ఆనం వంశానికి చెందిన సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాత్యులు, మొన్నటిదాకా వెంకటగిరి శాసనసభ్యులు మళ్ళీ ఆత్మకూరు నియోజకవర్గంలో నాయకత్వం వహించనున్నారు. ఈదపా ఆయన ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేయడం, మంగళవారం ఓట్లలెక్కింపులో 7106ఓట్ల ఆధికత్యతతో ఘన విజయం సాధించి శాసనసభ్యులు కావడంతో మళ్ళీ ఆనంవంశంలో 3వతరం నేతగా నాయకత్వం వహించనున్నారు. . గతంలో ఆయన ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించి మున్సిపల్, ఆర్థిక శాఖల మంత్రిగా వ్యవహరించి ఇక్కడ ప్రాతినిధ్యం, నాయకత్వం వహించిన విషయం తెల్సిందేకాగా 2017లో ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌చార్జ్‌గా నాయకత్వం వహించారు. 2019 ఎన్నికల సమయంలో ఆయన వైసిపిలో చేరి వెంకటగిరి నియోజకవర్గంనుండి శాసనసభ్యులుగా ఘనవిజయం సాధించి అక్కడ ప్రాతినిధ్యం వహిస్తూ వైసిపి పాలనపట్ల అసంతృప్తిగళం విన్పించడం, ప్రజాసమస్యలు తీర్చలేకపోతున్నామని ఆవేదన చెందడంతోపాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన పార్టీకి వ్యతిరేకంగా ఓటువేశారన్న అభియోగం మోపి పార్టీనుండి సస్పెండ్ చేశారు. ఆయన కొంతకాలంగా మౌనంగా ఉండగా తెలుగుదేశం జాతీయప్రధానకార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్ర జిల్లాలో ప్రవేశించనుండడంతో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఆహ్వానం మేరకు వెళ్ళి కలవడం, మర్నాడే నెల్లూరులో టిడిపి అతిరధమహారదులంతా ఆనం నివాసానికి వెళ్ళి పార్టీలోకి ఆహ్వానించడం, ఆయన కార్యాలయానికి వెళ్ళడం, పార్టీలో చేరేలా నిర్ణయించుకున్నామని, అయితే జూలై చివరనకానీ, ఆగస్టు మొదటివారంలో కానీ చేరతానని ఆయన పేర్కొనడంతోపాటు లోకేష్ పాదయాత్ర ఆత్మకూరు నియో.కవర్గంలో ఆరంభం కానుండగా నిర్వహణాబాధ్యత రామనారాయణరెడ్డి స్వీకరించి అఖండస్వాగతం పలికేలా చేయడంతోపాటు యాత్రను దిగ్విజయవంతం చేశారు. ఆయన టిడిపిలో చేరడం ఖాయం కాగా ఆత్మకూరు నుండే పోటీచేయనున్నారని, ఈమేరకు అధిష్టానం కూడా ఖరారు చేయనుందన్న ప్రచారం సాగుతుండగా వెంకటగిరినుండి పోటీచేస్తారని కొంత ప్రచారం సాగింది. ఎట్టకేలకు ఆయన ఆత్మకూరు టిడిపి అభ్యర్థిగా పోటీచేయడం, విజయం సాధించడంతో మళ్ళీ ఆత్మకూరు నియోజకవర్గంలో ఆయన నాయకత్వం ఆరంభం కానుంది. 2009లో ఈనియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన ఆనం రామనారాయణరెడ్డి ఘనవిజయం సాధించి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో తొలుత మున్సిపల్ శాఖమంత్రిగా, అనంతరం ఆర్థికశాఖా మంత్రిగా వ్యవహరించడంతోపాటు వైఎస్ఆర్‌కు అత్యంత సన్నిహితులుగా కొనసాగుతుండేవారు. ఆయన మరణానంతరం కొణిజేటి రోశయ్య, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిల మంత్రి వర్గంలో కూడా రామనారాయణరెడ్డి ఆర్థిక శాఖామంత్రిగా వ్యవహరించారు. ఆసమయంలో ఆత్మకూరు నియోజకవర్గానికి వేలకోట్ల రూపాయల నిధులతో అభివృద్ధిపనులు, ఆర్డీవో,మున్సిపల్, ప్రాంతీయ వైద్యశాల ,ప్రభుత్వపాలిటెక్నిక్, గురుకుల పాఠశాల, అన్ని మండలాలకు ఐటిఐలు, కస్తూర్భాపాఠశాలలు, ఆదర్శపాఠశాలలు , అనేక రోడ్లు, వంతెనలు, భవనాలు, బృహత్తర తాగునీటి పథకాలు తదితరాలను మంజూరు చేయించారు. అయితే రాష్ట్ర విభజన పరిణామాలతో కాంగ్రెస్ ప్రజలనిరాదరణకు గురికాగా 2014లో ఆత్మకూరులో కాంగ్రెస్ అభ్యర్థిగా ఆనం నామినేషన్ వేసి ఎన్నికల ప్రచారం కూడా



నిర్వహించకుండా వదిలేసినా దాదాపు 9వేల ఓట్లు లభించాయి. ఆయనకు ఆత్మకూరులో బంధువర్గం, అశేషఅనుచర,అభిమాన గణం ఉండడంతో అప్పట్లో ఆవిధంగా గౌరవంగా ఓట్లు లభించాయని పలువురు అభిప్రాయపడుతుంటారు. 2017లో ఆయన కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించిన దృష్ట్యా తెలుగుదేశంలో చేరి ఇన్‌చార్జ్ పదవిని చేపట్టారు. అయితే పలు కారణాలతో 2019 ఎన్నికల సమయంలో టిడిపిపై మనస్థానం చెందిన రామనారాయణరెడ్డి వైసిపిలో చేరి వెంకటగిరి నుండి పోటీచేసి విజయం సాధించారు. కానీ వైసిపి పాలన అప్రజాస్వామికంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఉందని, ప్రజాసమస్యలు తీర్చేపరిస్థితిలేదంటూ ఆయన తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. వివిద సందర్భాల్లో ఈ అభిప్రాయాలను ఆనం వ్యక్తం చేయడం, పార్టీ అధిష్టానం గుర్రుమనడం, పార్టీకి దూరం చేయడం జరిగింది. దాంతో ఆయన ఎలాంటి రాజకీయనిర్ణయం తీసుకోవాలా అనే యోచనలో ఉండగా టిడిపి అధినేత ఆహ్వానించడంతో ఆపార్టీలో పున:ప్రవేశానికి ఆనం సమ్మతించారు. దాంతోపాటు పార్టీలో చేరాక రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియో.కవర్గానికికే ఇన్‌చార్జ్‌గా నియమితులవుతారని, రానున్న ఎన్నికల్లో ఇక్కడే పోటీచేస్తారని బలంగా ప్రచారం సాగగా ఆ ప్రచారం నిజమైంది. ఆయనకు ఈనియోజకవర్గంలో తన తండ్రి, సహోదరుడు ఎమ్మెల్యేలుగా , మంత్రులుగా ప్రాతినిధ్యం వహించడం, ఆయనకు ప్రత్యేక అనుబంధం, అనుచర,అభిమాన,బంధు గణం ఉండడంతోపాటు ఆయన హయాంలో ప్రగతిని పరుగులు తీయించడంతో ఆయనపట్ల ప్రత్యేక పలుకుబడి,పరపతి ఉందని కూడా పలువురు భావిస్తుంటారు. ఆయన అనధికారికంగా అడుగుపెట్టి పోటీచేసి విజయం సాధించడంతో పార్టీకి నూతనోత్తేజం ఆపార్టీ శ్రేణుల్లో ఏర్పడింది. గతంలో రామనారాయణరెడ్డి సోదరుడు ఇక్కడ ఎమ్మెల్యేగా, మంత్రిగా వ్యవహరించడం, రామనారాయణరెడ్డి తండ్రి ఆనం వెంకటరెడ్డి ఇక్కడ ఎమ్మెల్యేగా, మంత్రిగా వ్యవహరించడం లెల్సిందేకాగా రామనారాయణరెడ్డి కూడా గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా, మంత్రిగా వ్యవహరించి మళ్ళీ తాజాగా ఎమ్మెల్యేగా విజయం సాధించి మరోదపా ఈనియోజకవర్గానికి ప్రాతినిధ్యం, పార్టీకి నాయకత్వం వహించనున్నారు.

## ఆత్మకూరు నియోజకవర్గం

### ఆనం కు అభినందనల వెల్లువ



**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డికి అనంతసాగరం మండల నాయకులు ఆయన స్వగృహానికి వెళ్లి అభినందనలు తెలిపారు. మాజీ జిల్లా డిసిసిబి చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, మెట్టుకూరు కృష్ణారెడ్డి, యోగు పెంచలయ్య, బైన బోయిన నరేష్, తదితర నాయకులు పుష్పగుచ్చాలను అందించి గెలుపు పై ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు ఆనం గతంలో చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు భరోసా బాగుంటుంది అన్న ఉద్దేశంతో ఓట్లు వేసి గెలిపించాలని ధనుంజ రెడ్డి అన్నారు. తన గెలుపు కోసం కృషి చేసిన నియోజకవర్గ, మండల నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, అనుచర గణానికి ఆనం కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో తాను చెప్పిన, చేసిన ప్రతి వాగ్దానాన్ని తప్పకుండా నెరవేర్చేందుకు తన వంతు కృషి చేస్తారని తెలిపారు.

### ఆనం గెలుపు పై సర్వత్ర సంబరాలు

### తగ్గిన వైసిపి మెజారిటీ

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** రాష్ట్రంలో టిడిపి పార్టీ అనూహ్య ప్రభంజన విజయం, నియోజకవర్గంలో ఆనం గెలుపు పై అనంతసాగరం మండలంలో శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. గ్రామ గ్రామాల్లో మంగళవారం సాయంత్రం బాణా సంచా కాల్చి, డబ్బులు మేళ తాళాల నడుమ కేరింతలు కొట్టారు. ఆనం గెలుపు వెనుక ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి, ఆయన చరిస్మా, అభివృద్ధి చేస్తాడన్న విశ్వాసంతోపాటు వివిధ అనుచర గణాల సమిష్టి కృషి రెండు దశాబ్దాల తరువాత నియోజకవర్గంలో టిడిపి జెండా రెపరెపలాడింది. ఆనం రామనారాయణ రెడ్డి వ్యక్తిగత గ్రామాల వారి అనుచర గణం, బొల్లినేని, కొమ్మి వర్గీయుల కృషి,మండల పార్టీ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించిన మెట్టుకూరు కృష్ణారెడ్డి వ్యూహం మండలంలో వైసీపీకి గతంలో ఏడు వేల మెజారిటీ ఉన్న సంఖ్యను 700కు దిగజార్చేలా చేసింది. ఎన్నికల సరళిని గమనిస్తే మండలంలో మొత్తం ఓటర్లు 35702 ఉండగా అందులో పోల్ అయినవి 29758 మాత్రమే. మండలంలో పోల్ అయినవి 83% కాగా టిడిపికి 13,416, వైసీపీకి 14, 019 ఓట్లు లభ్యం అయ్యాయి. వైసిపి కంచుకోట అయిన అనంతసాగరం మండలంలో మునిపెన్నడు లేనివిధంగా మెజారిటీ మూడు అంకెల సంఖ్యకు పతనం కావడం తమ గెలుపే అని టిడిపి శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## అంబరాన్నంటిన తెలుగుదేశం నేతల సంబరాలు

**సీతారామపురం మేజర్ న్యూస్**రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలవడం ఉదయగిరిలో తెలుగుదేశం అభ్యర్థిగా కాకర్ల సురేష్ 13వేల ఓట్లతో గెలవడంతో సీతారాంపురం మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచుకుంటూ బాణాసంచా పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఉదయగిరిలో కాకర్ల సురేష్ గెలుపు అభివృద్ధికి మరో మలుపు లాగా ఉంటుందని నాయకులు కార్యకర్తలు తెలిపారు. సీతారాంపురం మండలంలో మారం రెడ్డి పల్లి, దేవిశెట్టిపల్లి, సీతారామపురం పంచాయతీ సంఘసానిపల్లి, సింగారెడ్డిపల్లి . బాలాయపల్లి.అత్యధిక ఓట్లు సాధించడంతో ఆయా ప్రాంతాల్లో కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

## ఉదయగిరిలో టిడిపి సంబరాలు



**ఉదయగిరి మేజర్ న్యూస్.**సాధారణ ఎన్నికల భాగంగా మంగళవారం లెక్కింపు టిడిపి కూటమి రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించడంతో ఉదయగిరి పట్టణంలో టిడిపి నాయకులు సంబరాలు చేపట్టారు ఈ సందర్భంగా పలు వీధుల్లో నినాదాలుతో కూడిన ర్యాలీ నిర్వహించారు ఎస్సీ కాలనీ చంచల బాబు అతిథి గృహంలో టిడిపి నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు రియాజ్ బొజ్జ నరసింహులు నల్లిపోగు రాజా మా అలీజాన్ మా భాష తదితరులు పాల్గొన్నారు

## జోరుగా మద్యం విక్రయాలు

**ఉదయగిరి మేజర్ న్యూస్** ఉదయగిరి ప్రాంతంలో మంగళవారం అనధికారిక మద్యం విక్రయాలు జోరుగా సాగాయి సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా అధికారులు మద్యం దుకాణాలను మూసివేశారు అయితే మద్యం బెల్ట్ షాప్ ల నిర్వాహకులు ముందుగానే షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి నిల్వ చేసుకున్నారు షాపులు మూతపడడంతో మద్యం కోసం మందు బాబులు బెల్ట్ షాపులు ఆశ్రయించారు బెల్ట్ షాపుల నిర్వాహకులు ఒక్కో బాటిల్ పై వంద నుంచి 150 రూపాయలు అదనంగా విక్రయాలు చేపట్టారు ప్రధానంగా కూల్డ్రింక్స్ దుకాణాలు ప్రాంతంలో మద్యం విక్రయాలు జోరుగా సాగాయి మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్న సంబంధిత అధికారులు పట్టి పట్టినట్లు వ్యవహరించడం పై పలువులు విమర్శలకు తావిస్తుంది

## ఉదయగిరి తెలుగుదేశం ఎమ్మెల్యేగా కాకర్ల గెలుపు పై సర్వత్ర సంబరాలు



### 11 వేల మెజారిటీతో కాకర్ల విజయం

**వింజమూరు మేజర్ న్యూస్**ఉదయగిరి నియోజకవర్గం వైసీపీకి కంచుకోటగా ఇప్పటివరకు నిలిచింది అలాంటి కంచుకోటలో బద్దలు కొట్టేందుకు యువకిశోరం కాకర్ల సురేష్ బరిలో దిగి ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండాను రెపరెపలాడించి ఆ కోటను బద్దలు కొట్టాడు తొలిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ప్రజల అండదండలతో వారి ఆశీస్సులతో సుమారు 11వేల ఓట్ల మెజారిటీతో అఖండ విజయాన్ని చేజిక్కించుకొని తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు కు కానుకగా అందజేశారు కాకర్ల సురేష్ గత రెండు సంవత్సరాలుగా తమ సొంత నిధులు వెచ్చించి ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తూ ప్రజల ఇబ్బందులను తీరుస్తూ ప్రతి గ్రామాన్ని తిరిగి వారి యొక్క గ్రామ సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తూ ఉన్న మహోన్నత వ్యక్తిగా కాకర్ల సురేష్ ప్రజలతో మమేకమయ్యారు ఈ నేపథ్యంలోనే సార్వత్రిక ఎన్నికలు రావడం నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ పొందడం జరిగింది అప్పటినుండి అహోరాత్రులు కష్టపడుతూ ఓటర్లను కలుస్తూ తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేయాలంటూ అభ్యర్థిస్తూ తన ప్రచారాన్ని కొనసాగించారు ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి సరైన వ్యక్తిగా ప్రజలందరూ గుర్తించి ఆయన గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపుగా భావించి అత్యంత అధిక మెజారిటీతో గెలిపించారు నా విజయం ఉదయగిరి నియోజకవర్గ ప్రజల విజయంగా ఆయన అభివర్ణిస్తూ నా విజయానికి సహకరించిన ప్రతి ఒక్క ఓటర్లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు నాపై విశ్వాసంతో నన్ను గెలిపించారని ఈ నియోజకవర్గ అభివృద్ధిపై శాయశక్తుల కృషి చేసి నిజం చేస్తానని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఇప్పటివరకు ఉదయగిరి నియోజకవర్గంలో ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని వారి కోరికను నిజం చేస్తానని తెలిపారు ఆయన విజయాన్ని తెలుసుకున్న అభిమానులు అనేక గ్రామాల నుండి వెళ్లినటువంటి వారు ఆయనకు అభినందనలు తెలిపారు

## ఆత్మకూరులో నిరుపయోగభవనాల మయం





### -లక్షలాది రూపాయల నిధులు వ్యయం

### - అంతులేని నిర్లక్ష్యానికి సాక్ష్యం

**ఆత్మకూరు,మేజర్న్యూస్**: ఆత్మకూరు మండలంలో ప్రభుత్వం లక్షలాదిరూపాయల వ్యయంతో అనేక భవనాలు నిర్మించగా వినియోగం లేకపోవడం, నిధుల కొరతతో కొన్ని భవనాల పనులు నిలిచిపోవడం అత్యధికంగా ఉంటూ అంతులేని నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యాలుగా దర్శనమిస్తున్నాయి. పట్టణంలోని ఇరిగేషన్,మున్సిపల్,సోమశిల ప్రాజెక్టు కార్యాలయాల సముదాయ ఆవరణలో ఓ మూలన చెట్లమధ్య నిర్మిణం నలిచిపోయిన భవనం దర్శనమిస్తోంది, ఆభవనం పరిస్థితి గురించి ఆరా తీయగా దాదాపు 12సంవత్సరాల క్రితం మెప్మా కార్యాలయ భవనమని తెలిపారు. ఆత్మకూరు మున్సిపాలిటిగా అప్గ్రేడ్ అయ్యాక మహిళలకు సంబంధించి మెప్మా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈకార్యాలయానికి భవననిర్మాణం కోసం అప్పట్లో ప్రభుత్వం 25లక్షల రూపాయలు మంజేరు చేయగా కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి పునాదులు, శ్లాబ్లెవల్వరకు గోడలు నిర్మించి అర్ధాంతరంగా పనులు నిలిపివేశారు. అప్పట్లో అంచనాలు తక్కువవేశారన్న కారణంగా కాంట్రాక్టర్ పనులను నిలిపివేశారని, అప్పటినుండి ఈభవనం నిర్మాణంకు నోచుకొనక గోడలకే పరిమితమై కంపచెట్ల మధ్య కన్పిస్తోంది. ఈభవనం పనులు పూర్తిచేయాలన్న ఆలోచనే లేకపోయింది. మెప్మా కార్యాలయాలను మహిళల సౌలభ్యం కోసం ఆత్మకూరు పట్టణంలోని పంటవీధి ప్రాంతంలో 13లక్షల రూపాయలతో ఒక భవనం, ఇరిగేషన్ కార్యాలయం వద్ద 25లక్షల రూపాయలతో మరో భవనం నిర్మించేలా ప్రభుత్వం మంజూరు చేసింది. పంటవీధిలోని భవనాన్ని పూర్తిచేశారు. అయితే ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో అధునాతనంగా మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మించడంతో అందులోనే ఒక భవనాన్ని మెపా& మ కార్యాలయానికి కేటాయించగా అక్కడ కొనసాగుతోంది. పంటవీధిలోని మెప్మా భవనాన్ని వార్డు సచివాలయానికి కేటాయించగా కొనసాగుతోంది. అయితే పనులు నిలిచిపోయిన భవనం మాత్రం చుట్టూరా కంపచెట్లతో ఉండగా దాన్ని ఎవరైనా చూడడం కానీ, పరిశీలించడం కానీ, తదుపరి చర్యలు తీసుకునే యోచన చేయడం కానీ జరగలేదు. ఈలెవల్ పనులకు వెచ్చించిన నిధులు వృధా అయినట్లేనని సర్వత్రా భావిస్తున్నారు, ఆత్మకూరు మండలంలో అనాదిగా లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన అనేక భవనాలను వినియోగించకుండా వదిలేయడం, కొన్ని భవనాలు పనులు ప్రారంభించి నిధులకొరత అంటూ అర్ధాంతరంగా నిలిచిపోయి దర్శనమిస్తుండడం, ఈవిషయాన్ని పదేపదే పత్రికలు ఘోషించినా పట్టించుకునే నాధుడు లేకపోవడం పరిపాటిగా మారింది. ఆత్మకూరు పట్టణంలో ఆర్డీవో,తహశిల్దారు కార్యాలయాల భవనాలు దశాబ్దకాలంగా పనులు పూర్తికాకుండా దర్శనమిస్తున్నాయి. ఫారెస్ట్ శాఖ గతంలో సాధారణ, సోషల్ఫారెస్ట్, తెలుగుగంగ విభాగాలుగా ఉండగా మూడు కార్యాలయాలు, ముగ్గురు రేజర్లకు, సిబ్బందికి క్వార్టర్స్, నెల్లూరుపాళెం చెక్పోస్ట్ వద్ద క్వార్టర్లు నిర్మించగా కొంతకాలానికి తెలుగుగంగ విభాగాన్ని తరలించగా అప్పటినుండి సాధారణ అటవీవిభాగ కార్యాలయ భవనం మాత్రమే వినియోగంలో ఉండగా మిగతావన్నీ నిరుపయోగంగా శిధిలమవుతున్నాయి. కరటంపాడు మజరా సాతానుపల్లిలో ఈగ్రామాన్ని వరదలదృష్ట్యా ఎగువప్రాంతానికి తరలించాలంటూ లక్షలాది రూపాయలు వెచ్చించి పట్టాపొలాన్ని కొనుగోలు చేసి గ్రామస్థులకు పట్టాలిచ్చారు. వారు అక్కడకు నివాసాలు వెళ్ళకుండానే ముందస్థుగా ఒక వంతెన, ఒక కమ్యునిటిహోల్, ఒక పాఠశాల భవనాలను దాదాపు 17లక్షల రూపాయల వ్యయంతో నిర్మించగా అవి నిరుపయోగంగా శిధిలమవుతున్నాయి. పాతజంగాలపల్లిలో పాఠశాలలేకుండానే ఒక భవనం నిర్మించగా వినియోగించకుండానే శిధిలమై ఇటీవల తొలగించారు. మహిమలూరులో ఒక డ్వాక్రాభవనం నిధుల కొరతతో రెండుదశాబ్దాలుగా పనులు పూర్తికాకుండా నిరుపయోగంగా దర్శనమిస్తోంది. ప్రభుత్వం కొంతమేరకు నిధులు మంజూరు చేయడం, అర్ధాంతరంగా పనులు నిలిచిపోతుండడం, పూర్తిగా నిధులిచ్చిన భవనాలు పూర్తయినా వినియోగంలో లేకపోవడం జరుగుతుండగా రికార్డులను బట్టి కానీ, నేరుగా కానీ ఈపరిస్థితి ఎందుకుంది, ఏంచేయాలి, వినియోగంలోకి తెచ్చేదెలా అని యోచించే పరిస్థితే కానరావడం లేదు. అవసరమైనచోట భవనాలు కావాలన్నా మంజూరు కాకున్నా సాతానుపల్లి, పాతజంగాలపల్లి లాంటి చోట్ల అనవసరంగా లక్షలరూపాయల నిధులు వ్యయం చేయడాన్ని మరి అధికారులు ఎలా భావిస్తుంటారో అని పలువురు వ్యాఖ్యానిస్తుంటారు. ఆత్మకూరు మండలంలో ఈపరిస్థితిని బట్టి దాదాపు ఒక కోట్లాదిరూపాయల ప్రభుత్వ నిధులు వృధా అయినట్లేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి ఏదేని స్పందన లభిస్తుందేమో చూడాల్సి ఉంది.

# ఆశల పల్లకిలో హై లెవెల్ కెనాల్





**అనంతసాగరం (మేజర్ న్యూస్ )మెట్ట ప్రాంత మండలాలకు సాగు త్రాగు నీరు అందించాలన్నదే ప్రాజెక్ట్ మహా సంకల్పం. భూ సేకరణలో జాప్యం, నిధుల కొరత, నిర్మాణాలకు అడుగడుగున అడ్డంకులుగా మారాయి. గుత్తేదారు ఆలస్యం, ప్రభుత్వాల అలసత్వం రైతాంగ ఆశలపై నిట్టూర్పులనే మిగిల్చిన వైనం**

## -చిరకాల స్వప్నం నెరవేరే దెన్నటికో

## -నిర్మాణ పనులకై ఎదురుతెన్నులు

ఆత్మకూరు ఉదయగిరి సెగ్మెంట్లలోని దుర్భిక్ష కరువు ప్రాంతాల కడగండ్లను సోమశిల జలాలతో కడ తీర్చాలనిది హై లెవెల్ లిఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం. ఏప్రిల్ 1, 2013 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు అప్పటి ముఖ్యమంత్రిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పనులకు శంకుస్థాపన చేశారు.అట్టహాస శిలాఫలక ఏర్పాటు తో కరువు పీడిత ప్రాంత రైతాంగం ఆనందోత్సాహం పొందారు. అయితే ఆ తరువాత కొన్ని సంవత్సరాల వరకు భూ సేకరణ కొనసాగింది. క్రమంలో అటవీ, రెవిన్యూ భూమి,వాటి పరిహార చెల్లింపులు ప్రారంభ పనులకు తీవ్ర కాలయాపన జరిగింది.రెండు దశలలో విడతల వారీగా నిధుల మంజూరు తో పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులు సంకల్పించారు. తొలిగా 853 కోట్ల రూపాయల ప్రతిపాదిత వ్యయం కాగా, తదుపరి ఫేజ్ 2 క్రింద 648 కోట్ల రూపాయల నిధుల కేటాయింపులు జరిగాయి. మొత్తం కెనాల్ ప్రాజెక్ట్ నిర్మాణానికి 5320 ఎకరాల అవసరం కాగా 2690 ఎకరాలను మాత్రమే భూసేకరణ జరిగింది. సోమశిల ప్రాజెక్టు వద్ద ఉత్తర కాలువతో అనుసంధానిస్తూ భారీ పంప్ హౌస్ ను నిర్మించారు. భాగంగా ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గంలోని ముఖ్యంగా నాలుగు మండలాలకు సంబంధించి 90 వేల ఎకరాల కు సాగునీరు అందించాలి. అంతేకాక ఆ మండలాలకు చెందిన 58 రెవెన్యూ గ్రామ పరిధిలోని 2.5 లక్షల ప్రజలకు త్రాగునీరు అందించాలి. మొత్తం ప్రాజెక్ట్ లో భాగంగా మొదటి దశలో 5 మినీ రిజర్వాయర్లను, రెండవ దశలో అదనంగా మరో రెండింటిని నిర్మించాల్సి ఉంది.సోమశిల నుండి భారీ పైపు లైన్ ద్వారా ఐదు టీఎంసీల నీటిని తరలించి రిజర్వాయర్లకు నింపుకుని ఉదయగిరి వరకు గల నీటి ఎద్దడి ప్రాంతాలకు తరలించాలన్నది ఉద్దేశం. అయితే కార్యాచరణ, నిర్మాణాత్మక కొనసాగింపు విషయంలో అనేక అవాంతరాలు నేటికీ అడ్డుగోడ లా నిలుస్తున్నాయి.భూ సేకరణలో పరిహార చెల్లింపులు దశలవారీగా జరుగుతూ ఉండటం. కోల్పోయిన రైతులు ప్రభుత్వం నష్టాన్ని ఇచ్చేవరకు పనులు చేపట్ట రాదని భీష్మించుకుని కూర్చోవడం జరుగుతూ వచ్చింది. గతంలో భూసేకరణ కు చుక్కల భూమి తీవ్ర ఆటంకంగా ఉండేది ప్రస్తుతం ఆ విషయంలో సమస్య లేకపోవడం ఓ అనుకూల పరిస్థితిగా చెప్పవచ్చు. నిధుల కొరతతో సదరు గుత్తేదారునికి సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం పనుల పురోగతికి విఘాతం కలిగించేలా చేసింది.సోమశిల ప్రాజెక్టు నుంచి పీకే పాడు వరకు గ్రావిటీ ద్వారా నీటి తరలింపు అక్కడ పంప్ హౌస్ ఏర్పాటు. అటు నుంచి నీటిని మర్రిపాడు మండలం పడమటి నాయుడు పల్లి కి తరలించి అక్కడ ఏర్పాటుచేసిన మినీ బ్యాలెన్స్ రిజర్వార్లోకి పంపి. అటు నుంచి పొంగూరు, ఇసుకపల్లి, పెగళ్లపాడు, కంప సముద్రం, గుండె మడగల ఇలా మర్రిపాడు, వింజమూరు ఏఎస్పేట మండలాల్లోని పలు కరువు ప్రాంతాలను అనుసంధానం చేస్తూ పూర్తిస్థాయి నిర్మాణ పనులు జరగాల్సి ఉంది. అయితే ఈ తరహాలో సోమశిల జలాలను తరలించే క్రమంలో భూ నైసర్గిక స్వరూపాన్ని బట్టి ప్రతికూల పరిస్థితులు మెండుగా ఉన్నాయి. అయినప్పటికీ లిఫ్ట్ ఇరిగేషన్ పద్ధతి ద్వారా జలాలను మెట్టప్రాంతాలకు తరలించి రైతాంగ చిరకాల స్వప్నాన్ని నెరవేర్చాలన్న దృఢ సంకల్పం ఆ తరువాత ఏ ప్రభుత్వ యంత్రాంగంలోను కానరాని పరిస్థితి. ఇలా మెగా సంస్థ పదేళ్లలో పూర్తి చేయాల్సిన ఈ ప్రాజెక్టు పనులు నేటికీ 58 శాతానికి మించి జరగలేదు. కాలయాపన నేపథ్యంలో తొలిగా ప్రతిపాదించిన వ్యయం కు నేడు అదనంగా పెరిగిన మెటీరియల్ ధరల క్రమంలో రెండు రెట్లు అదనంగా వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొని ఉంది.

### హై లెవెల్ పూర్తి పై ఆనం హామీ

సోమశిల జలాలను మెట్ట ప్రాంతాలకు తరలించి సాగు, త్రాగునీటి ఎద్దడి లేకుండా చేస్తానని గతంలో తాను ప్రారంభించిన పనులను మరలా ఎమ్మెల్యేగా గెలిచాక ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం లో జరిగిన ప్రతి ఎన్నికల ప్రచారంలో ఆనం సంజీవరెడ్డి హై లెవెల్ కెనాల్ పనులను పున ప్రారంభిస్తానని ఆనం రామనారాయణరెడ్డి పలుమార్లు హామీ ఇస్తూ వచ్చారు. వాస్తవ పరిస్థితులను గమనిస్తే ఈ ప్రాజెక్టు ప్రతిపాదనకు, అప్పటి ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నుంచి నిధుల మంజూరు, ఫేస్ వన్ క్రింద పనుల అనుమతికి కాంగ్రెస్ మంత్రిగా ఉండిన ఆనం పాత్ర కీలకమనే చెప్పాలి. ఆ తరువాత మర్రిపాడు లో అప్పటి వైఎస్ఆర్సిపి పార్టీ ఐటీ మంత్రిగా మేకపాటి గౌతంరెడ్డి వర్చువల్ కార్యక్రమం ఫేస్ 2 క్రింద మరికొన్ని ప్రాంతాలకు లబ్ధి చేకూరేలా ఈ ప్రాజెక్టు డిజైన్ ను మార్చి శంకుస్థాపన చేశారు. అయితే ఆ పనులు ప్రారంభానికి నోచుకున్న దాఖలాలే లేవు.

### శిధిలాస్థితిలో భారీ పరికరాలు

ఈ మహోన్నత ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రముఖ కంపెనీ అయిన మెగా సంస్థ నిర్మాణ పనులను చేజిక్కించుకుంది. సోమశిల వద్ద భారీ పంప్ హౌస్ ను ఏర్పాటు చేసింది. అత్యధిక మెగా కెపాసిటీ కలిగిన జనరేటర్ లను,మోటార్లను, ఒక్కసారిగా రెండు టీఎంసీల నీటిని పంపిణీ చేయగల భారీ ఐరన్ పైపులను సిద్ధం చేసింది. నేడు గతంలో నిర్మించిన ప్రతి భారీ నిర్మాణాలు నిరుపయోగంగా ఉన్నాయి. ఐరన్ పరికరాలు తుప్పు పట్టి ముళ్ళ చెట్ల నడుమ దినంగా పడి ఉన్నాయి .కొన్ని చిన్న తరహా పరికరాలు దొంగలపాలు అయ్యాయి. హై లెవెల్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే మర్రిపాడు మండలానికి ఎక్కువ శాతం లబ్ధి చేకూరే అవకాశం ఉంది. అలాగే మరో కరువు మండలమైన వింజమూరుకు ఓ వరం కానున్నది.చెంతనే సోమశిల జలాశయం ఉన్నప్పటికీ సాగు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న మెట్ట గ్రామాల ఇక్కట్లు తీరనున్నాయి.మొత్తానికి నాలుగు కరువు పీడిత మండలాలకు ఈ ప్రాజెక్టు సస్యశ్యామలం చేయనున్నది.

# సర్వేపల్లి నియోజకవర్గం

## సోమిరెడ్డి గెలుపుతో మొక్కులు తీర్చుకున్నా పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణమ్మ..



పొదలకూరు మేజర్ న్యూస్..మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందడంతో పొదలకూరు స్థానిక శివాలయం నందు మంగళవారం నాడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేయడంతో ఆపద మొక్కుల వాడికి మొక్కును తీర్చుకున్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమిరెడ్డికి ఏపి క్యాబినెట్ లో మంత్రి పదవి రావాలని ఆ దేవదేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకున్నారని చంద్రన్న ప్రభుత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు.

## పొదలకూరులో సోమిరెడ్డి గెలుపు పట్ల సంబరాలు...



పొదలకూరు మేజర్ న్యూస్.. సర్వేపల్లి నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపు సాధించడంతో పట్టణ ప్రజలు మంగళవారం సాయంత్రం సంబరాలు జరిపారు. రామ మందిరం సమీపంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో.. పట్టణంలోని జమున థియేటర్ సమీపంలో తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరిగాయి. పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ ఆనందోత్సహాలు వ్యక్తం చేశారు. పట్టణంలోని సంగం రోడ్డు కూడలి నుంచి రామనగర్ సెంటర్ వరకు బైకులతో ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ సోమిరెడ్డి విజయం కార్యకర్తల గెలుపని అభివర్ణించారు. సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని కొనియాడారు .రాక్షస రాజ్యం పోయిందని రామరాజ్యం ఏర్పడబోతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి 17,994 ఓట్లతో గెలవడం శుభపరిణామన్నారు. తెలుగుదేశం పార్టీని అభిమానించి సోమిరెడ్డిని గెలిపించిన సర్వేపల్లి ప్రజలకు నిరంతరం రుణపడి ఉంటామన్నారు.

# సర్వేపల్లి లో టిడిపి జెండా....

### భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా సోమిరెడ్డి గెలుపు.

### గ్రామీణ ప్రాంతాల్లో సంబరాలు.

### మంత్రి కాకాణిని ఓడించిన..... సోమిరెడ్డి.



**ముత్తుకూరు, జూన్ 4 (మేజర్ న్యూస్)** సర్వేపల్లి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగిరింది. 2024 ఎన్నికల సంగ్రామంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. మంగళవారం ఎన్నికల ఫలితాలు నిలపడగా టిడిపి అభ్యర్థిగా పోటీచేసిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించారు. తన ప్రత్యర్థి అయినటువంటి రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఓడించాడు. ప్రియదర్శిని కళాశాలలో జరిగిన కౌంటింగ్ ప్రక్రియలో సోమిరెడ్డికి భారీ మెజార్టీ చేకూరింది. దీంతో సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గంలో అలుపెరగని పోరాట యోధుడిగా ఆయన పోరాటాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టి రాష్ట్ర మంత్రిగా పనిచేసిన కాకాణిని ఓడించి గెలిచారు.

**ఎమ్మెల్యే హోదాతో శాసనసభకు సోమిరెడ్డి.**

సర్వేపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ 20 సంవత్సరాలుగా ఓడిపోతూ వస్తుంది. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ ఓటమి చెందుతూ ఉన్నప్పటికీ నియోజకవర్గంలో సోమిరెడ్డి పోటీ చేస్తూ వచ్చారు. ఎలాగైనా సర్వేపల్లి గెలవాలని సోమిరెడ్డి కంకణం కట్టుకొని ఈ ఎన్నికల్లో పోటీపడ్డాడు. ఈ తరుణంలో విజయం సాధించారు. సుధీర్ఘకాలం తర్వాత ఆయన ఎమ్మెల్యే హోదాతో ఆయన శాసనసభకు వెళ్లే అవకాశం రావడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. సోమిరెడ్డి ఎన్నికల్లో గెలవడానికి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. రాష్ట్ర ప్రభుత్వ విమర్శిస్తూ, మరోవైపు మంత్రి కాకాని అరాచకాలు అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆరోపణ చేస్తూ ప్రజలకు తెలియజేసి సక్సెస్ కావడం జరిగింది. గ్రావెల్ తవ్వకాలతో పాటు మట్టి మాఫియా, ఖనిజం తరలింపు, పరిశ్రమల్లో ఉద్యోగాలు లేకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నోటిఫికేషన్లు జారీ చేయకపోవడం, ల్యాండ్ యాక్ట్ చట్టం, అక్రమ కేసులు గురించి నియోజకవర్గ ప్రజలకు తెలియజేశారు. టిడిపి అధికారంలోకివస్తే హామీలను నెరబరస్తామని చెప్పారు. ఇవన్నీ కూడా సక్సెస్ కావడం జరిగింది. అదేవిధంగా అసంపూర్తి నాన్ ఫిషర్మెన్ ప్యాకేజీని కూడా ఇస్తామని చెప్పారు. ఈ నేపద్యంలో సోమిరెడ్డికి విజయం చేకూరింది. అదేవిధంగా పార్టీ కార్యకర్తలు నాయకులు ఎంతో శ్రమించి విజయానికి సహకారం అందించారు.

# ముంగలదొరువులో అంబరాన్ని అంటిన సంబరాలు





**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ :** తోటపల్లి గూడూరు మండలం ముంగలదొరువులో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. సర్వేపల్లి నియోజకవర్గంలోసోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి 16 వేల పైచిలుకు మెజారిటీతో గెలుపొందడంతో మహిళలు కేక్ కట్ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా సోమిరెడ్డి గెలవడంతో తమ కల నెరవేరిందని ఇంకా అత్యున్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.ముఖ్యంగా మహిళలు, యువత సోమిరెడ్డి గెలుపు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముంగలదొరువు సర్పంచ్ చిట్టేటి కవిత, కోనేటి ప్రభావతి, ఇరగరాజు విమలావతి, ఇరగ రాజు హరిత, లక్ష్మీకాంతమ్మ, కోనేటి రమాదేవి,తుమ్మల మీనాక్షి, కోనేటి నిర్మలమ్మ, దగ్గు పద్మ, సంగవరపు బుజ్జమ్మ, పిట్టి పార్వతమ్మ, భాగ్యమ్మ, సర్వేపల్లి నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి పోతన కుమార్, ఇరగరాజు సుబ్బారావు, ఇరగరాజు రవీంద్రబాబు, పులి కిరణ్, పిట్టి గణేష్ మరియు ముంగలదొరువు యూత్.

# చేపలకు కోళ్ల వ్యర్థాలు..... పట్టించుకోని అధికారులు.

### -ఈ చేపలు తింటే క్యాన్సర్లు

### - మామూళ్లు మత్తులో మత్స్యశాఖ

### -దారి పొడవున దుర్గంధం

**బుచ్చి రెడ్డి పాలెం (మేజర్ న్యూస్ )** మామూళ్ళ మత్తులో మత్స్యశాఖ కళ్ళు మూసుకోవడం ప్రజల పాలిట శాపం గా మారి పోయింది. కోళ్ల వ్యర్థాలు తినే చేపలు తింటే క్యాన్సర్ వ్యాధి వస్తుందని ప్రముఖ వైద్యులు చెబుతున్న మత్స్య శాఖ తమకు నెల మామూళ్లు వస్తే చాలు ప్రజలు ఎలా పోతే తమకు ఎందుకు అంటూ వ్యవహరిస్తున్న వైనమిది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లోని పలు మండలాలలో మంచి నీటి చేపలకు కోళ్ల వ్యర్థాలు వేయడం జరుగుతుంది. మంచి నీటి చేపల పెంపు కోసం రైతులు వాటికి తవుడు, పౌష్టికహారం వేయాల్సిఉంది. వీటి రేటు అధికం కావడం తో చేపల రైతులు కోళ్ల వ్యర్థాల పై ఆధారపడుతున్నారు. చేపలు తింటే క్యాన్సర్లు....... కోళ్ల వ్యర్థాలను తిని పెరిగిన మంచి నీటి చేపలు తింటే క్యాన్సర్ వ్యాధి తో పాటు కిడ్నీ, లివర్, వ్యాధులు వస్తాయని ఆరోగ్య శాస్త్ర వేత్తలు చెబుతున్నారు. దీనిపై అవగాహన లేని ప్రజలు వాటిని తిని అనారోగ్యం పాలవుతున్నారు. కోళ్ల వ్యాపారులు కోళ్ల ను చంపి మాంసం తీసుకొని మిగిలిన వ్యర్థలను డమ్ము లో వేసి మరగ బెట్టి అమ్ముతున్నారు. వీటిని చేపల రైతులు కొనుగోలు చేసి మంచి నీటి చేపల గుంటల్లో వేస్తున్నారు. వీటిని చేపలు తినడం వలన వాటి మాంసం తింటే రోగాలు వస్తాయని తెలిసిన కూడా గుట్టు చప్పుడు కాకుండా వాటిని ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.

**మాముళ్ళ మత్తులో మత్స్య శాఖ......**

మంచి నీటి చేపల గుంటల్లో కోళ్ల వ్యర్థాలు వేయడం నిషేధం. వాటి పై మత్స్య శాఖ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ చేపల గుంటల రైతులు మత్స్య శాఖ లోని పై అధికారుల నుంచి కింది స్థాయి అధికారుల వరకు నెల మామూళ్లు ఇస్తున్నట్లు సమాచారం. ఈ మామూళ్ళ మత్తులో మత్స్య శాఖ అధికారులు చేపల గుంటలు వైపు వెళ్లడం మానివేశారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం, సంగం మండలాల్లో ఈ పరిస్థితి మరీ ఎక్కువగా కనిపిస్తుంది. దీని పై మత్స్య శాఖ కు ఎన్నో పిర్యాదు లు వెళ్లిన వాటిని అధికారులు బుట్టదాఖలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి

**దారిపొడవున దుర్గంధం..........**

ఈ కోళ్ల వ్యర్థాలను నెల్లూరు పట్టణం నుంచే కాకుండా, చెన్నై, బెంగుళూరు లాంటి నగరాలు నుంచి కూడా తీసుకొని వస్తున్నారు. ఈ వ్యర్థాలు తీసుకొని వెళ్లే వాహనాలు రోడ్డు మీద వెళ్ళుతుంటే ఐదు నిముషాలు పాటు ప్రజలు ముక్కులు మూసుకోవాల్సిందే. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భం లో కూడా చెక్ పోస్ట్ ల నుంచి ఈ దుర్గంధం వాహనాలు వెళుతున్న కూడా ఎవ్వరు పట్టించుకోవడం లేదు. గతం లో బుచ్చిరెడ్డి పాలెం మండలం కాగులపాడు గ్రామం లో ని ప్రజలు ఈ వ్యర్థాల దుర్గంధం తట్టుకోలేక వాహనాలను పట్టుకుని మత్స్య శాఖ కు పిర్యాదు చేస్తే వారు వచ్చి ఇంక మీదట వేయరులే అని సర్ది చెప్పి పంపిన సంఘటనలు కూడా ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఈ వ్యర్థాల పై చొరవ తీసుకొని ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్నారు.

## షేక్. బాదుల్లాకు 30000 ఆర్థిక సహాయాన్ని అందించిన స్నేహితులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో వెంగళరావు నగర్ 23 వార్డులో నివసిస్తున్న షేక్. ఖాసిం కుమారుడు షేక్. బాదుల్లా హైబీపీతో పెరాసిస్ రావడంతో కుడికాలు, కుడిచేయి నోటిమాట పడిపోయినది గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న విశ్వదయ స్కూల్లో చదివిన తన మిత్రులు షేక్ ఖాసిం కుమారుడికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ,అలాగే నాలుగు చక్రాల బండిని జీవన ఉపాధి కొరకు వారి తండ్రి షేక్. ఖాసింకు అందించినట్లు తెలిపారు. అలాగే ఖాసీం తన కుమారుని స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనిబాషా షేక్. షాదుల్లా, హర్ష, హజరత్ ఉన్నారు.

## కావలి నియోజకవర్గం ప్రజలు కావ్య కు ఘన విజయాన్ని ఇచ్చారు.

## నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి కావ్య కు కావలి నియోజకవర్గం ప్రజలు ఘన విజయాన్ని అందించారు. గతంలో వైసిపి అధికారంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అయిదు సంవత్సరాల్లో చేసిన అరాచక పాలనకు స్వస్తి పలికి 2024 సార్వత్రిక ఎన్నికల్లో కావ్య కృష్ణారెడ్డికి ఘన విజయాన్ని అందించడం ఘన జరిగింది. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్నో సమస్యలు అసౌకర్యాలు ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, అలాగే అభివృద్ధి అనేది కావలి నియోజకవర్గం లో శూన్యంగా మారిపోవడం ప్రజలు ఈ ఐదు సంవత్సరాల్లో పడిన కష్టాలకు ఇక చాలు... అని ప్రజలు రామిరెడ్డికి బై బై చెప్పి కావ్య కృష్ణారెడ్డికి స్వాగతం పలుకుతూ కావలి నియోజకవర్గం ప్రజలు అభిమానం, కసితో గెలిపించుకున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త విద్యావంతుడు కావలి నియోజకవర్గం లో పరిశ్రమలు స్థాపించి తన నమ్ముకున్న వారికి ఎంతో మంది నిరుద్యోగులకు కి ఉద్యోగ అవకాశాలు కల్పించిన కావ్య కృష్ణారెడ్డికి కావలి నియోజకవర్గం ప్రజలు ఘనవిజయాన్ని అందించి పెట్టారని చెప్పడంలో కూడా సందేహం లేదు. ఎందుకంటే ఈ సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు పొంది కావలి అభివృద్ధికి తను శక్తి వంచన లేకుండా చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. అలాగే తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను కూడా ప్రజలకు వివరించి రాష్ట్రంలో రామరాజ్యం వచ్చిందంటే ప్రజలు ఎల్లవేళలా సంతోషంగా ఉంటారని ఈ రాక్షస పాలనలో మధ్యతరగతి, పేదవారు, ధనవంతులు, కూడా ప్రశాంతంగా జీవించిన దాఖలాలు లేవని, ఎన్నో కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి ఉద్యోగస్తుల దగ్గర నుండి చివరికి కూలి చేసుకొనే కార్మికుడు, శ్రామికులు కూడా ఈ ఐదు సంవత్సరాల్లో ఎక్కడ కూడా సంతోషంగా ఉన్నా దాఖలాలు లేవు. ప్రజలు మార్పులు కోరుకొని ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎప్పుడు ఫలితాలు వస్తాయా.... తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని కావలి నియోజకవర్గం ప్రజలు అధిక మెజార్టీతో గెలుపులో ఉంటారు అని ఎంతో సంతోషంగా ఉన్నారని విశ్లేషకులు, ప్రజలు, ప్రజా సంఘాలు చర్చించుకోవడం విశేషం. ఏది ఏమైనాప్పటికీ కావలి పట్టణ మరియు నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకోవడం విశేషం. అలాగే "సూర్య" ప్రతినిధితో కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నామీద కావలి పట్టణ ప్రజలు నియోజకవర్గ ప్రజలు చూపిన ప్రేమ కు మరియు నన్ను అధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా కావలి నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని ప్రజలకు సందేశాన్ని పంపారు. ఈ ఘన విజయం ప్రజలకే అంకితం అని తెలిపారు.

# మూడు దశాబ్దాల అనంతరం...

**నెల్లూరుసిటీలో ఎరిగిన టీడీపీ జెండా**
**- విజయకేతనం ఎగురవేసిన డాక్టర్ పొంగూరు నారాయణ**
**- 72,489 ఓట్ల మెజార్టీతో నెల్లూరు నగర శాసనసభ్యులుగా గెలుపు**
**- నారాయణ వైపే మొగ్గుచూపిన నెల్లూరు నగర ఓటర్లు**
**- కలిసి వచ్చిన నారాయణ అభివృద్ధి మంత్రం**
**- వరంగా మారిన వైసీపీ అసమ్మతి**
**- ఇక వైసిపి కోటకు బీటలే**
**- ఆనందోత్సవాల్లో కూటమి శ్రేణులు, నెల్లూరునగర ప్రజలు**
**- లిప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చిన డాక్టర్ పొంగూరు నారాయణ.**

**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్ )**నెల్లూరు నగర నియోజకవర్గంలో మూడు దశాబ్దాలు అంటే 30 సంవత్సరాల చరిత్రను డాక్టర్ పొంగూరు నారాయణ తిరగరాశారు. ప్రజాధరణతో కనీవినీ ఎగురని రీతిలో 72,489 ఓట్ల ఆధిక్యతతో నెల్లూరు సిటీ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ జెండా రెపరెపలాడింది. డాక్టర్ పొంగూరు నారాయణ భారీ విజయం సొంతం చేసుకున్నారు. ప్రజలంతా నారాయణ అభివృద్ధి మంత్రం వైపే మొగ్గుచూపారు. దానికి తోడు టీడీపీ జనసేన, బీజేపీ శ్రేణుల సంపూర్ణ మద్దతు కలిసివచ్చింది. ఇదిలాఉంటే వైసీపీలో నెలకొన్న అసమ్మతి కూడా డాక్టర్ పొంగూరు నారాయణకు ప్లస్ పాయింట్ అయింది. దీంతో విజయం వచ్చి నారాయణ చెంత చేరింది. దాదాపు మూడు దశాబ్ధాల అనంతరం నెల్లూరు సిటీలో టీడీపీ జెండా రెపరెపలాడింది. ఫలితంగా నెల్లూరు సిటీ ఇక అభివృద్ధి మయమేనని ఇటు పార్టీల శ్రేణులు, ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**ఆనందోత్సవాల్లో కూటమి శ్రేణులు.....**

2024 సార్వత్రిక ఎన్నికల్లో....మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ 72,489 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించడంతో కూటమి శ్రేణులు సంబరాలు చేశారు. తన ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి షేక్ ఖలీల్ అహ్మద్ పై...పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు నుంచి ప్రతీ రౌండ్‌లోనూ నారాయణ ముందంజలో ఉన్నారు. తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో గెలుపొంది... ఎమ్మెల్యేగా శాసన సభలో ఆయన అడుగు పెట్టనున్నారు. ప్రధానంగా ఈ విజయానికి 2014 నుంచి 2019 వరకు ఆయన చేసిన అభివృద్ధే కారణమని సంతోషం వ్యక్తం చేశారు. నారాయణ విజయకేతనంతో... అటు కుటుంబ సభ్యులు..ఇటు టీడీపీ శ్రేణులు భారీ ఎత్తున సంబరాలు చేసుకున్నారు. టీడీపీ కార్యాలయాలు, నారాయణ క్యాంప్ కార్యాలయంలో టీడీపీ నేతలు, మహిళలు నృత్యాలు చేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. నెల్లూరు జిల్లాలో కూటమి క్లీన్ స్వీప్ చేయడంతో... టీడీపీ నేతల ఆనందానికి అవదుల్లేవ్.

**ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకుంటా – డాక్టర్ పొంగూరు నారాయణ......**

2024 సార్వత్రిక ఎన్నికల్లో తనపై నమ్మకంతో ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని డాక్టర్ పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. ఫలితాల వెల్లడి అనంతరం డిక్లరేషన్ ఫారం అందుకున్న ఆయన కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కాలేజీ వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో...72,489 ఓట్లతో విజయం సాధించడం జరిగిందన్నారు. మొత్తం ఓట్లు 2 లక్షలా 39వేలు అని...అందులో లక్షా 72వేల ఓట్లు పోల్ అయ్యాయన్నారు. అంటే 42 శాతం ఓటింగ్ పోలైందని...ఇది నెల్లూరు సిటీ చరిత్రలో ఇప్పటి వరకు లేదన్నారు. ఇంత భారీ విజయాన్ని అందించిన నెల్లూరు సిటీ ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిజేస్తున్నానని.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. నెల్లూరుసిటీలోని సమస్యలన్నింటిని పూర్తి చేస్తానన్నారు. అదే విధంగా 2014 నుంచి 2019 వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని...కొన్ని మిగిలిపోయాయని...వాటిని వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేకుండా వదిలేసిందన్నారు. ఈ ఐదేళ్లలో ఒక్క వర్క్ కూడా పెండింగ్ లో లేకుండా పూర్తి చేస్తానన్నారు. జగన్ అరాచక పాలన కారణంగానే...ఈ ఎన్నికల్లో వైసీపీని ప్రజలు సింగిల్ డిజిట్‌కే పరిమితం చేశారన్నారు. గత ఐదేళ్లులో రాష్ట్రంలో పాలన సర్వనాశనం చేశాడన్నారు. టీడీపీ విజయానికి కార్యకర్తలు ఎంతో శ్రమించారన్నారు. అందుకోసమే కార్యకర్తలకు అండగా ఉండాలన్న ఉద్దేశంతోనే నా కుటుంబ సభ్యులంతా కలిసి ఏడాదికి వారి సంక్షేమానికి రూ. 10 కోట్లను ఖర్చు చేస్తున్నామన్నారు.

**ఫలించిన నారాయణ అభివృద్ధి మంత్రం.....**

నెల్లూరు నియోజకవర్గం 2014 నుంచి వైసీపీ కి కంచుకోటగా ఉండేది. 2014, 2019లో పోలుబోయిన అనీల్ కుమార్ వైసిపి పార్టీ తరపున విజయం సాధించారు. అయితే ఈ దశాబ్దం కాలంలో అభివృద్ధి కుంటుపడింది. 2014లో మంత్రి పదవి చేపట్టిన డాక్టర్ పొంగూరు నారాయణ వేలాది కోట్ల రూపాయలు నిధులతో నియోజవర్గం ముఖచిత్రం మారేలా అభివృద్ధి పనులు చేపట్టారు. 2024 ఎన్నికల ప్రచారంలో డాక్టర్ పొంగూరు నారాయణ ప్రతి నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ తన ఆలోచనలను ప్రజలతో పంచుకున్నారు. అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వినిపించారు. దీంతో నియోజకవర్గంలో ఏ డివిజన్‌లో ప్రచారానికి వెళ్లినా ఓటర్లు నారాయణ అభివృద్ధికి జేజేలు పలుకుతూ ఆయన వెంట నడిచారు. ఓ వైపు తెలుగుదేశం బలం.. మరో వైపు నారాయణ అభివృద్ధి మంత్రం వెరసి వైసిపి కోటను బద్దలు కొట్టేలా నారాయణ వైపు ఓటర్లు అధిక శాతం నిలబడ్డారని... అదే నారాయణ గెలుపునకు సోపానమని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్యనేతలంతా నారాయణ గెలుపును తమ గెలుపుగా భావించి.. వారి వర్గీయులు పూర్తి అండదండలు అందించారు. తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ కూటమిగా కలవడంతో నియోజవర్గంలో ఆ పార్టీ ఓటర్ల ఓట్లంతా మూకుమ్మడిగా నారాయణ వైపు నిలబడ్డారని రాజకీయ పరిశీలకులు తెలియజేస్తున్నారు.

**1998లో రాజకీయ ఆరంగేట్రం**

డాక్టర్ పొంగూరు నారాయణకు 1998లో టీడీపీ అధినేత నారా చంద్రబాబుతో పరిచయం రాజకీయాల వైపు తిప్పింది. తొలుత టీడీపీ సర్వే విభాగానికి తన మేధోశక్తిని వినియోగించిన నారాయణ క్రమంగా క్రియాశీల రాజకీయాల వైపు అడుగులు వేశారు. 2004 నుంచి 2014 వరకు ప్రతిపక్ష పాత్రకే పరిమితం అయిన టీడీపీ వెన్నంటి ఆయన చేసిన సేవలు కొద్ది మందికే తెలుసు. అయితే కష్టకాలంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలవడంతో పాటు ప్రజల






శ్రేయస్సు కోసం పాటుపడే నారాయణ తపన, పట్టుదల చూసి ఆయన్ని చంద్రబాబు కూడా ఎంతగానో ప్రోత్సహించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి రావడంతో చంద్రబాబు తన మంత్రివర్గంలో డాక్టర్ నారాయణకు స్థానం కల్పించారు. కొత్త రాష్ట్రం అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో కూడా నారాయణకు భాగస్వామ్యం కల్పించారు. ఆంధ్రప్రదేశ్ మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖలతో పాటు నూతన రాజధాని అమరావతి నిర్మాణంలోనూ నారాయణ కీలక పాత్ర పోషించారు.

**మూడు దశాబ్ధాల తర్వాత నెల్లూరు సిటీలో టీడీపీ జెండా రెపరెపలు.....**

1994లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు నియోజకవర్గం నుంచి తాళ్లపాక రమేష్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా విజయం సాధించి ఆ పార్టీ ఆవిర్భావ అనంతరం రెండవ విజయాన్ని నమోదు చేశారు. అనంతరం నియోజకవర్గాల విభజన జరిగింది. ఈ క్రమంలో మూడు దశాబ్ద కాలాల తర్వాత నెల్లూరు నగర నియోజకవర్గం నుంచి తొలిసారిగా తెలుగుదేశంపార్టీ నుంచి డాక్టర్ పొంగూరు నారాయణ విజయకేతనం ఎగురవేశారు. నియోజకవర్గ ప్రజలంతా నారాయణ వైపే మొగ్గుచూపారు. డాక్టర్ పొంగూరు నారాయణ అభివృద్ధి మంత్రానికి ఆకర్షితులై పలువురు నేతలు తండోపతండాలుగా వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. దీనికి తోడు వైసీపీలో పొరపచ్చాలు కూడా నారాయణకి లాభించాయి. ఫలితంగా నెల్లూరు సిటీ శాసనసభ్యులుగా డాక్టర్ పొంగూరు నారాయణ విజయం సుసాధ్యమైంది.

**ఆనందోత్సవాల్లో నెల్లూరు నగర ప్రజలు, పార్టీల శ్రేణులు.....**

నెల్లూరు నగర శాసనసభ్యులుగా డాక్టర్ పొంగూరు నారాయణ 72,489 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడంతో నగర ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులతో పాటు రాష్ట్రంలోని అభిమానులంతా ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. తమ నేత నారాయణ గెలుపుతోనే రాష్ట్రంతో పాటు నెల్లూరు నగరం అభివృద్ధి చెందుతుందని వారంతా ఆశాభావం